క్లుప్తంగా

బీఆర్‌ఎస్ విజయం ఖాయం

● ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చింతపల్లి : రాష్ట్రంలో ముచ్చటగా మూడోసారి బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమని దేవరకొండ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని హరిజనాపురం, గడియగౌరారం, వర్కాల, రాయినిగూడెం, కిష్టరాయినిపల్లి, ఎం.మల్లేపల్లి, పికె.మల్లేపల్లి, కుర్రంపల్లి, వింజమూరు, ధైర్యపురితండా, చింతపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేతావత్ బీల్యానాయక్, వద్య రమేశ్‌నాయక్, కంకణాల వెంకట్‌రెడ్డి, నట్వ గిరిధర్, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నృత్య ప్రదర్శనలో విద్యార్థినికి అవార్డు

పెద్దవూర : సాంస్కృతిక శాఖ 25ఏళ్లు పూర్తి చేస్తున్న సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో రజతోత్సవ వేడుకల్లో పెద్దవూర మండలం బట్టుగూడెం విద్యార్థి చామకూరి హింసిని విజయం సాధించి అవార్డు పొందారు. ఈ సందర్భంగా హింసిని గ్రామస్తులు, కుటుంబ సభ్యులు అభినందించారు. నృత్యప్రదర్శనలో ఉత్తమ ప్రతిభను కనబర్చి అవార్డును పొందడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర భాషా సంస్కృతిశాఖ సంచాలకులు డాక్టర్ మామిడి శ్రీహరికృష్ణ, కేంద్ర సంగీత నాటక అవార్డు గ్రహీత కళారత్న వేదాంత రాదేశ్యాం, నాట్య కోవిద యం. కాంతారావు పాల్గొన్నారు.

భగత్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

హాలియా : బడుగు, బలహీన వర్గాలకు చెందిన సాగర్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి నోముల భగత్‌ను భారీ మెజార్టీ గెలిపించేందుకు బీసీలంతా కృషి చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుగు లక్ష్మీనారాయణ అన్నారు. ఆదివారం హాలియా పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పిల్లిరాజు, హాలియా మున్సిపల్ వైస్ చైర్మన్ సుధాకర్, బీసీ సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, యాదవ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోటేష్ యాదవ్ పాల్గొన్నారు.

ఎన్నికలు పూర్తయ్యే వరకు సహకరించాలి



నాయకునితండాలో ఫ్లాగ్‌మార్చ్ చేస్తున్న పారా మిలటరీ బలగాలు

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్‌ఐ సురేష్ కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో పారా మిలటరీ బలగాలతో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ సురేష్ మాట్లాడుతూ ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే వారిపై చట్టరీత్య చర్యలు తప్పవని అన్నారు.

రైతు సంక్షేమ ప్రభుత్వం..బీఆర్‌ఎస్



మిర్యాలగూడ : భాస్కర్‌రావును గజమాలతో సత్కరిస్తున్న నాయకులు



మిర్యాలగూడ : భాస్కర్‌రావు ప్రచారానికి హాజరైన ప్రజలు

● మిర్యాలగూడ అభ్యర్థి భాస్కర్‌రావు

మిర్యాలగూడ : బీఆర్‌ఎస్ రైతు సంక్షేమ ప్రభుత్వం అని ఆ పార్టీ మిర్యాలగూడ అభ్యర్థి భాస్కర్‌రావు అన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మిర్యాలగూడ మండలం హట్యాతండా, చింతపల్లి, కేశ్యాతండా, ఎఫ్‌సీఐతండా, వాల్యతండా, బోట్యానాయక్‌తండా, మహేశ్వరపురం, వెంకటాద్రిపాలెం, దుర్గానగర్, కేశవానగర్ తదితర ప్రాంతాల్లో బీఆర్‌ఎస్ ప్రగతి యాత్ర నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లోని పలు దేవాలయాల్లో ఎమ్మెల్యే భాస్కర్‌రావు నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామాల్లోని అన్నివర్గాల ప్రజలు స్వచ్ఛందంగా కదలివచ్చి స్వాగతించారు. మహిళా కోలాట బృందం, తెలంగాణ కళాకారులు ఆటపాటలతో అలరించారు. గిరిజన మహిళలు సాంప్రదాయ నృత్యాలు చేసి ఉత్సాహపరిచారు. పలువురు మహిళలు బొట్టు పెట్టి, మంగళ హారతులతో దీవించారు. అభిమానులు పెద్ద ఎత్తున పూలమాలలు వేసి శాలువాలతో అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత మారుమూల పల్లెలు, గిరిజనతండా కళకళలాడుతున్నాయన్నారు. అంతర్గత సీసీ రోడ్లు, ప్రధాన బీటీ రోడ్లు, మురుగుకాల్వల నిర్మాణాలు, బ్రిడ్జిల నిర్మాణాలు, పల్లె ప్రకృతివనాలు, వైకుంఠధామాలు, డంపింగ్‌యార్డులు, రైతు వేదికలు, మౌలిక వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. అంతేగాక అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం బీఆర్‌ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇదే సంక్షేమాభివృద్ధి కొనసాగడానికి మరోసారి బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు అమరేందర్‌రెడ్డి, ఎంపీపీ సరళహన్మంతెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ చిట్టిబాబునాయక్, పాల్గొన్నారు.

ముత్తిరెడ్డికుంటలో 800 మందితో ర్యాలీ

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భాస్కర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆదివారం పట్టణంలోని



మిర్యాలగూడ : వెంకటాద్రిపాలెంలో మాట్లాడుతున్న భాస్కర్‌రావు

ముత్తిరెడ్డికుంటలో స్థానిక కౌన్సిలర్ పత్తిపాటి సంజాత, మిర్యాలగూడ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తిపాటి నవాబు ఆధ్వర్యంలో 800మంది కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ముత్తిరెడ్డికుంటలో ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలంటూ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. బడుగు, బలహీన వర్గాల పేదలకు అండగా నిలిచి పేదల సంక్షేమమే ధ్యేయంగా పని చేసిన వ్యక్తి భాస్కర్‌రావు అని అన్నారు. ఆయన బారీ మెజార్టీతో గెలిపించాలని ర్యాలీ నిర్వహించారు.

ప్రజల మద్దతు నాకే..

సాగర్ నియోజకవర్గ రూపురేఖలు మారుస్తా



'ప్రచారానికి వెళ్లిన ప్రతి చోటా ప్రజల నుంచి నాకు ఆదరణ లభిస్తోంది. భారీ మెజార్టీతో విజయం సాధిస్తానన్న ధీమా ఏర్పడింది. నామీద నమ్మకంతో బీఆర్‌ఎస్, బీజేపీలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు కాంగ్రెస్‌లో చేరుతున్నారు. ఈ ప్రాంత బిడ్డగా.. ప్రజల మధ్యనే ఉంటూ వారి సమస్యలపై ప్రతి నిత్యం కొట్లాడుతున్నాను. ఎమ్మెల్యే అయ్యాక నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతా'నని కాంగ్రెస్ నాగార్జునసాగర్ అభ్యర్థి కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. ఆయన 'సాక్షి'తో మాట్లాడారు. - హాలియా

- స్థానికంగా ఉంటా.. సమస్యలు పరిష్కరిస్తా.
- నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తా..
- విద్యా, వైద్య సౌకర్యాలు మెరుగుపర్చుతా...

కాంగ్రెస్ సాగర్ నియోజకవర్గ అభ్యర్థి కుందూరు జయవీర్‌రెడ్డి

నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. ఎక్కడికెళ్లినా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి స్వాగతం పలుకుతున్నారు. కాంగ్రెస్‌కు పట్టం కట్టాలని ప్రజలు భావిస్తున్నారు. భారీ మెజార్టీ ఇస్తారని ఆశిస్తున్నాను. నియోజకవర్గానికి మా నాన్న చేసిన అభివృద్ధి వాళ్ల కళ్ల ముందే కనిపిస్తోంది. గడిచిన ఐదేళ్ల కాలంలో నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడింది. నేను గెలిచాక స్థానికంగానే ఉండి అభివృద్ధి ప్రణాళికలు రూపొందించుకుని ముందుకు సాగుతా.

జానారెడ్డి హయాంలోనే అభివృద్ధి..

సాగర్ నియోజకవర్గంలో ఏడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన మా నాన్న కుందూరు జానారెడ్డి హయాంలోనే నియోజకవర్గ అభివృద్ధి జరిగింది. గిరిజన తండాలకు రోడ్లు, కరెంట్ సౌకర్యంతో పాటు 34 వేల ఇళ్లు, 2 లక్షల ఎకరాలకు సాగునీరు, 1048 కిలోమీటర్ల రహదారుల నిర్మాణంతో పాటు మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగినట్లు మా వద్ద లెక్కలతో సహా ఉన్నాయి.

పోటీ పరీక్షలకు సిద్ధం కావాలి..

నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించేలా కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన జాబ్ క్యాలెండర్ అమలు చేయడానికి కట్టుబడి ఉంది. యువత చెడ్డదారిలో పోకుండా చదువుపై మనస్సును నిలిపి పోటీ పరీక్షలకు సిద్ధం కావాలి. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఉద్యోగ అవకాశాలు విస్తృతం చేయనున్నాం. ప్రైవేట్ రంగాల్లోనూ ఉపాధి కల్పించడానికి నేను సొంతంగా కృషి చేస్తాను. యువత మేధస్సును పరిపూర్ణంగా వినియోగించుకుంటాం.

విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి..

నియోజకవర్గంలో ప్రజలు వైద్య సేవలు సక్రమంగా అందక ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి మండల, మేజర్ గ్రామ పంచాయతీల్లో ప్రజలకు కావాల్సిన ఆధునిక వైద్య సౌకర్యాలు కల్పించి వైద్య సేవలు స్థానికంగానే అందేలా చర్యలు తీసుకుంటాం. విద్యా సౌకర్యాలు లేక చాలా మంది ఇబ్బందులు పడుతున్నారు. చాలా స్కూళ్లలో టీచర్ల కొరత ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే.. టీచర్ల కొరత తీర్చడంతో పాటు శిథిలావస్థకు చేరుకున్న పాఠశాలలకు మరమ్మతు చేయించి ప్రైమరీ స్కూళ్లపై ప్రత్యేక దృష్టి సారిస్తాను.

బీఆర్‌ఎస్‌తోనే అందరికి భరోసా



పెద్దవూర : పులిచర్లలో ప్రచారానికి హాజరైన ప్రజలు

హాలియా : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలు గోస పడాల్సి వస్తుందని, అదే బీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తే అందరికి భరోసా ఉంటుందని నాగార్జునసాగర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి నోముల భగత్ అన్నారు. మాడుగులపల్లి మండలంలోని గజలాపురం, నిడమనూరు మండలంలోని ఊట్కూర్, అనుముల మండలంలోని కొత్తపల్లి గ్రామాలకు చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు ఆదివారం హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి నోముల భగత్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన పార్టీలో చేరిన వారికి బీఆర్‌ఎస్ కండువాలు కప్పి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం బీఆర్‌ఎస్ అభ్యర్థి నోముల భగత్ మాట్లాడారు. కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, బూడిద శేఖర్, లక్ష్మణ్, యల్లయ్య, కోటేష్, మురళి, మట్టారెడ్డి, గోవిందరెడ్డి, అమలేష్, నరేష్, చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కరెంట్ కష్టాలు తప్పవు

పెద్దవూర : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కరెంట్ కష్టాలు తప్పవని ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల భగత్, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డిలు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వారు మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థ ఓటర్లను కొనుగోలు చేసేందుకు జూబ్లీహిల్స్ నుంచి డబ్బుల సంచులతో వస్తున్నాడని, డబ్బులకు అమ్ముపోకుండా బీఆర్‌ఎస్ పార్టీ చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ రాంచందర్ నాయక్, రాష్ట్ర నాయకులు అంజయ్య యాదవ్, జెడ్పీటీసీ కృష్ణారెడ్డి, రవినాయక్, వెంకట్‌రెడ్డి, లింగారెడ్డి, మునిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సైదమ్మనాగయ్య, నరేందర్‌రెడ్డి, లింగయ్య పాల్గొన్నారు.



పెద్దవూర : పులిచర్లలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భగత్, పక్కన ఎమ్మెల్సీ కోటిరెడ్డి

బీఆర్‌ఎస్ పాలనలో సబ్బండ వర్గాల సంక్షేమం

మాడుగులపల్లి : బీఆర్‌ఎస్ పాలనలోనే సబ్బండ వర్గాల సంక్షేమం సాధ్యమని నాగార్జున సాగర్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల భగత్ అన్నారు. మండలంలోని గజలాపురం గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు ఆ పార్టీని వీడి హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భగత్ సమక్షంలో ఆదివారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఆయన గులాబీ కండువా కప్పి ఆహ్వానించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పొలగాని కృష్ణయ్య, మద్దిరాల లక్ష్మారెడ్డి, ఎల్లబోయిన శేఖర్, వెంకన్న పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కు ఎమ్మార్పీఎస్ మద్దతు

హాలియా : దళితులను ఆత్మగౌరవంతో నిలబెట్టడమే లక్ష్యంగా పూలే, అంబేద్కర్ ఆశ సాధనకు కృషి చేస్తున్న సీఎం కేసీఆర్‌కు బీఆర్‌ఎస్ పార్టీకి మద్దతుగా, సాగర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి నోముల భగత్ గెలుపు కోసం ఎమ్మార్పీఎస్ కృషి చేస్తుందని నియోజకవర్గంలోని ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ మొండికత్తి అశోక్ మాదిగ తెలిపారు. ఆదివారం పట్టణంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి భగత్‌ను ఆ సంఘం నేతలు కలిసి తమ మద్దతును ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వివిధ మండలాల అధ్యక్షులు అవరెండ్ల సైదులు, యేసు, వెంకన్న పాల్గొన్నారు.

పోరాడే నాయకుడిగా నన్ను గెలిపించండి

● మిర్యాలగూడ సీపీఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ : ప్రజా సమస్యలపై పోరాడే నాయకుడిగా తనను ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపాలని సీపీఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎన్‌ఎస్పీ క్యాంపు, శాంతినగర్, అశోక్‌నగర్, ఇస్లాంపురం, కూరగాయల మార్కెట్, ఆయా షాపింగ్‌మాల్స్‌లో విస్తృత ప్రచారం చేపట్టారు. అన్ని వర్గాల ప్రజలు ఆయనకు హారతులు, పూలదండలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ తన హయాంలోనే మిర్యాలగూడ అభివృద్ధి చెందిందని, ఇప్పుడు బీఆర్‌ఎస్ అభ్యర్థి తాను అభివృద్ధి చేసినట్లు గొప్పలు చెప్పుకుంటున్నాడని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, కార్యదర్శులు మల్లు గౌతంరెడ్డి, బావండ్ల పాండు, నజీర్, రాజారత్నం, సాబేర్‌అలీ, వీరాచారి తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీకి పంపండి

అడవిదేవులపల్లి : చట్టసభల్లో ప్రజాసమస్యల కోసం పోరాడే వారిని అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించాలని సీపీఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి ఓటర్లను కోరారు. ఆదివారం అడవిదేవులపల్లి మండలంలోని నడిగడ్డ, నల్లమిట్టతండా, సారగూడెం, బంగారుకుంటతండా, కాలువకట్ట గ్రామాల్లో జూలకంటి రంగారెడ్డి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. జూలకంటి ఆయా గ్రామాల ప్రజలు హారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన సంఘం కార్యదర్శి శ్రీరాములునాయక్, మండల కార్యదర్శి సైదులు, సైదానాయక్ పాల్గొన్నారు.



మిర్యాలగూడ : మార్కెట్‌లో జూలకంటి రంగారెడ్డిని కూరగాయల దండతో సన్మానిస్తున్న వ్యాపారులు

కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లకు ఓటుతో బుద్ధి చెప్పాలి

మాడుగులపల్లి : కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లకు ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య అన్నారు. మండలంలోని ఆగామోత్కూర్, చర్లగూడెం గ్రామాల్లో మిర్యాలగూడ సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగారెడ్డికి మద్దతుగా పార్టీ శ్రేణులతో కలిసి ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యుడు పతాని శ్రీను, రాజు పాల్గొన్నారు.



మహిళతో సెల్ఫీ దిగుతున్న రంగారెడ్డి

హక్కుల సాధనకు పోరాడే నాయకుడిని అసెంబ్లీకి పంపాలి

మిర్యాలగూడ : చేతి వృత్తిదారుల హక్కులపై పోరాడే సీపీఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డికి ఓటు వేసి గెలిపించాలని చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ ఎంవీ రమణ అన్నారు. ఆదివారం మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామంలో నిర్వహించిన చేతివృత్తిదారుల ఆత్మీయసమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆయా వృత్తిదారుల సంఘం నాయకులు గంజి మురళీధర్, సీతారాములు, వెంకట్ పాల్గొన్నారు.

ఓటుహక్కు.. వజ్రాయుధంలాంటిది



ప్రతిజ్ఞ చేయిస్తున్న జెడ్పీ సీఈఓ

చందంపేట : ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని జెడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి అన్నారు. ఆదివారం చందంపేట మండలం గన్నెర్లపల్లి గ్రామ పరిధిలోని చెంచుకాలనీలో ఓటర్లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాజకీయ పార్టీల ప్రలోభాలకు లోను కాకుండా స్వచ్ఛందంగా ఓటుహక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఓటర్లతో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా చెంచుకాలనీవాసులు తమ సమస్యలను జెడ్పీ సీఈఓకు విన్నవించారు. ఎన్నికల కోడ్ ముగియగానే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి బెనర్జీ, తహసీల్దార్ శ్రీరాములు, ఎంపీడీఓ రాములునాయక్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే



నెల్వలపల్లిలో బాలునాయక్‌కు స్వాగతం పలుకుతున్న కాంగ్రెస్ నాయకులు

పెద్దఅడిశర్లపల్లి : రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని దేవరకొండ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలునాయక్ అన్నారు.ఆదివారం కాంగ్రెస్ జెడ్పీ ఫ్లోర్ లీడర్ అలుగుబెల్లి శోభారాణిపవీరెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని చిల్కమర్రి, సూరెపల్లి, గుడిపల్లి, కేశంనేనిపల్లి, రోళ్లకల్లు, భీమనపల్లి, ఘనపురం పోల్కంపల్లి, మాదాపురం, పెద్దఅడిశర్లపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎల్లయ్య, మధుసూదన్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, లక్ష్మమ్మ, విజయలక్ష్మి, తదితరులున్నారు.

చింతపల్లి : తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ దేవరకొండ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలునాయక్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మండల పరిధిలోని నెల్వపల్లి, నసర్లపల్లి, తిరుమలాపురం, ఉప్పరపల్లి, వెంకటంపేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అంగిరేకుల నాగభూషణం, దొంతం సంజీవరెడ్డి, ముచ్చర్ల యాదగిరి, పాల్గొన్నారు.

బడుగుల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం



చందంపేట : తిమ్మాపురంలో లాలునాయక్‌ను గజమాలతో సత్కరిస్తున్న నాయకులు



చందంపేట : లాలునాయక్ ప్రచారానికి హాజరైన ప్రజలు

● దేవరకొండ బీజేపీ అభ్యర్థి లాలునాయక్

డిండి : బడుగు, బలహీన వర్గాలాభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని ఆ పార్టీ దేవరకొండ అభ్యర్థి కేతావత్ లాలునాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఆయన మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చెబుతున్న మాయమాటలకు నమ్మిమోసపావద్దని ఆయన ప్రజలకు సూచించారు. గడిచిన తొమ్మిదున్నరేళ్ల నుంచి సీఎం కేసీఆర్ కొనసాగిస్తున్న నిజాం పాలనకు చరమగీతం పాడేలా ఓటుతో ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ దేవరకొండ అసెంబ్లీ కన్వీనర్ ఏటి.కృష్ణ, మండలాధ్యక్షుడు వానం నరేందర్‌రెడ్డి, ఎంపీటీసీ రాధిక, నరసింహారావు, సైదా, రాఘవేంద్ర, జహంగీర్, అంజి, సాయి, అమృత్ తదితరులు పాల్గొన్నారు.

ఒక్క అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేస్తా

చందంపేట : దేవరకొండ ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇస్తే నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని బీజేపీ దేవరకొండ అభ్యర్థి కేతావత్ లాలునాయక్ అన్నారు. ఆదివారం నేరెడుగొమ్ము మండలంలోని తిమ్మాపురం, పలుగుతండా, నేరెగుడుగొమ్ము, పందిరిగుండుతండా, కేతేపల్లి, జోడుబాయితండా తదితర గ్రామాల్లో విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జగదీశ్వర్, రాజు, ఆంజనేయులు, సాగర్, గణేశ్, పాల్గొన్నారు.

ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

కొండమల్లేపల్లి, మిర్యాలగూడ టౌన్, దేవరకొండ : భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. దేవరకొండ, కొండమల్లేపల్లి మండల కేంద్రాల్లో ఆలిండియా సమతా సైనిక్‌దళ్, మిర్యాలగూడ పట్టణ కేంద్రంలో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రాజ్యాంగాన్ని పరిరక్షించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయా సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఆమోదం ద్వార దేశ ప్రజలకు రాజకీయ పరిపాలన పరంగా అనేక హక్కులు కల్పించబడ్డాయని గుర్తు చేశారు.



దేవరకొండలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

కాంగ్రెస్‌తోనే మారుమూల ప్రాంతాల అభివృద్ధి

● నాగార్జునసాగర్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి

త్రిపురారం : మారుమూల ప్రాంతాల్లో అభివృద్ధి కాంగ్రెస్ పాలనతోనే సాధ్యమవుతుందని నాగార్జునసాగర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఎన్నికల ప్రాచారంలో భాగంగా మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి శివాలయం వరకు నాయకులు, కార్యకర్తలతో కలసి రోడ్ షో నిర్వహించారు. జనం భారీగా తరలివచ్చి జైవీర్‌రెడ్డికి పూలుచల్లుతూ మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జైవీర్‌రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, ఎంపీపీ పాండమ్మ, జెడ్పీటీసీ భారతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భాస్కర్ నాయక్, అనుముల శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, పాల్గొన్నారు.

'సాగర్'ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

హాలియా : నాగార్జునసాగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. ఆదివారం హాలియా మున్సిపాలిటీతో పాటు అనుముల మండలంలోని హజారిగూడెం, నాయుడుపాలెం, చల్మారెడ్డిగూడెం, కొట్టాల గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అలాగే కౌన్సిలర్ చింతల చంద్రారెడ్డి- దీప్తి దంపతుల కుమారుడు నిహాన్‌రెడ్డి తాను దాచుకున్న డబ్బులు రూ.3వేలను కాంగ్రెస్ అభ్యర్థి జైవీర్‌రెడ్డికి విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణగౌడ్, మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, నాయకులు లింగారెడ్డి, చినబిక్షం యాదవ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చంద్రారెడ్డి, రాజారమేష్ యాదవ్, కౌన్సిలర్లు దీప్తి, సుధారాణి పాల్గొన్నారు.

మౌలిక సౌకర్యాలు కల్పించిందే జానారెడ్డి

నిడమనూరు : గ్రామీణ ప్రాంతాలకు మౌలిక సౌకర్యాలు కల్పించిందే మాజీ మంత్రి జానారెడ్డి అని అభ్యర్థి జైవీర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని సూరేపల్లి, ఐకేగూడల్లో ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నెలకు రూ.2500 పోత్రాహం, రూ.500లకే గ్యాస్ సిలిండర్ లాంటి ఎన్నో పథకాలు అమలు చేస్తామన్నారు. మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి మాట్లాడుతూ నిడమనూరులో కుందూరు జైవీర్‌రెడ్డి ప్రజలు చెప్పిన స్వాగతం మరిచిపోలేదన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, రంగశాయిరెడ్డి, జెడ్పీటీసీ రామేశ్వరిమట్టారెడ్డి, మాజీ జెడ్పీటీసీ మంగ్తాసైదయ్యనాయుడు, సర్పంచ్ పుష్పలత, వెంకట్రాహుల్, చినవీరయ్య, శివ, మేరెడ్డి వెంకటరెడ్డి, వల్లభరెడ్డి, లక్ష్మారెడ్డి, వివేక్‌కృష్ణ, విశ్వనాదుల రమేష్, దాసు, మధు, బొల్లం బాలయ్య, బొల్లం శ్రీను, రావిరాల శ్రీలత, వంశీ, శ్యామ్,అనుముల శంకర్ తదితరులు పాల్గొన్నారు.



హాలియా : ర్యాలీగా వస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి జైవీర్‌రెడ్డి



నిడమనూరు : సూరేపల్లిలో మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి జైవీర్‌రెడ్డి